ప్రజాశక్తి
ఆదివారం 15 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

జీవో నెం.1 ప్రతులను భోగి మంటల్లో వేస్తున్న సిపిఎం నాయకులు

నిరంకుశ జీవోను రద్దు చేయాల్సిందే..

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- భోగిమంటల్లో జీవో ప్రతులు దహనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ర్యాలీ, బహిరంగ సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నిరంకుశ జీవోను రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని కోరుతూ ప్రకాశం జిల్లా ఒంగోలులో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో దిబ్బల రోడ్డు జంక్షన్‌లో భోగి మంటలలో జీవో ప్రతులను దహనం ▶ 2లో

'వెలిగొండ' నిర్వాసితులను మెరుగైన ప్యాకేజీతో ఆదుకోవాలి

- ఆ తరువాతే నీరు విడుదల చేయాలి
- కటాఫ్ తేదీ ఈ ఏడాది ఆగస్టు వరకు పెంచాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్

నిర్వాసితులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మార్కాపురం

'పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' ముంపు గ్రామాల్లోని నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, త్యాగం చేసిన నిర్వాసితులను మెరుగైన ప్యాకేజీతో ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గుర్తు చేశారు. అర్హులైన నిర్వాసితులు సైతం ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీలో లేకపోవడంతో నిర్వాసితుల్లో ఆందోళన మొదలైంది. నిర్వాసితులకు ధైర్యం చెప్పేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుతో పాటు ఆ పార్టీ నాయకులు నిర్వాసిత గ్రామాల్లోని మార్కాపురం మండలంలోని గొట్టిపడియ, పెద్దారవీడు మండలంలోని సుంకేసుల గ్రామాల్లో శనివారం పర్యటించారు. ముందుగా గొట్టిపడియ గ్రామ నిర్వాసితులతో శ్రీనివాసరావు మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు రాకతో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లా ప్రజలంతా సుఖంగా ఉంటారని భావించి ఇక్కడి నిర్వాసితులు సర్వస్వాన్ని కోల్పోయేందుకు సిద్ధపడ్డారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు ప్రారంభించి.. పాతికేళ్లు దాటినా ఎలాంటి ప్యాకేజీ రాక... పునరావాసం ▶ 2లో

ఒంగోలులో భోగి మంట వెలిగిస్తున్న బాలినేన శ్రీనివాసరెడ్డి దంపతులు

భోగభాగ్యాల 'భోగి' 8లో

భట్టిప్రోలులో జరుగుతున్న కోడి పందేలు

జోరుగా కోడి పందేలు

- రూ.5 వేల నుంచి రూ.లక్ష వరకు బెట్టింగులు
- పోటీలను తిలకించిన మంత్రి తనయుడు..

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పల్లెకొన గ్రామంలో శనివారం భోగి పండుగ నుండే కోడి పందేలు జోరందుకున్నాయి. రూ.ఐదు వేలు నుంచి రూ.లక్ష వరకు వివిధ రకాల బరులు ఏర్పాటు చేసి.. పందేలు నిర్వహించారు. అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయని నిర్వాహకులు ప్రకటించడం గమనార్హం. మండల ప్రజా ప్రతినిధులు, మంత్రి నాగార్జున తనయుడు చందన్నాగ్ కోడి పందేలను తిలకించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి జూదరులు పందేలలో పాల్గొన్నారు.

అగ్రహారంలో వైభవంగా తెప్పోత్సవం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని కే అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పుష్కరిణిలో తెప్పోత్సవం ఘనంగా జరిగింది. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో తెప్పోత్సవంలో స్వామివారిని పుష్కరిణిలో ఊరేగించారు. ముందుగా ఆలయంలో గోదాదేవి కల్యాణం ఘనంగా జరిగింది. కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్తలు శిద్దా వెంకటేశ్వరరావు దంపతులు, శిద్దా సూర్యప్రకాష్‌రావు దంపతులు, శిద్దా హనుమంతరావు దంపతులు, కొప్పు రావూరి శ్రీరామ్మూర్తి దంపతులు, పోలిశెట్టి ప్రభాకర్‌రావు దంపతులు, ఉదయం దంపతులు, కృష్ణసాయి గ్రానైట్స్ మేనేజర్లు కమలాకర్, ఆంజనేయులు, శ్రీనివాసరావు, కోట బాలకష్ణ, ఆలయ వంశపారపర్య ధర్మకర్తలు రవి రామానుజాచార్యులు, కాండూరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ గుంటి గంగాభవాని అమ్మవారు

కొంగొత్త ఆశల నవ నూతన పుష్యరాగాల సంక్రాంతికి స్వాగతం సుస్వాగతం.
రైతులు ప్రజలందరూ పాడిపంటలతో పసిడి రాశులతో
పరిఢ విల్లాలని ఆకాంక్షిస్తూ .....శ్రీ గుంటి గంగాభవాని
అమ్మవారి చల్లని కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్య
సుఖశాంతులతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ..

ఎ బి భాస్కర్‌రెడ్డి
కార్యనిర్వహణాధికారి

కటకంశెట్టి శ్రీనివాసరావు
చైర్మన్,

శ్రీ గుంటి గంగాభవాని అమ్మవారి దేవస్థానం.
సోమవరప్పాడు గ్రామం, తాళ్లూరు మండలం.

'వెలిగొండ' నిర్వాసితులను మెరుగైన ప్యాకేజీతో ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

లేక ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. 2006లో ఎకరానికి రూ.లక్ష పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటికి యూనిట్ లెక్కన రూ.50 వేలు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికిప్పుడు ఆ గ్రామాలు ఖాళీ చేసి ఎక్కడైనా స్థిరపడాలంటే ఎప్పుడో ఇచ్చిన కొద్దిపాటి పరిహారం ఏ మూలకూ సరిపోదన్నారు. నిర్వాసిత గ్రామాలను ఖాళీ చేసే నాటికి ఉన్న విలువ ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఆస్తులకు పరిహారం చెల్లించిన వెంటనే పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్యాకేజీ కూడా అప్పుడే ఇవ్వాల్సిందన్నారు. నిర్వాసితులను రెండున్నర దశాబ్ధాలుగా పట్టించుకోకపోవడం ప్రభుత్వానిదే తప్పిదమన్నారు. ఆ తప్పిదానికి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. పొలాలకు, ఇంటి నిర్మాణాలకు తిరిగి ప్రస్తుత రేట్ల ప్రకారం పరిహారం చెల్లిస్తే గానీ కొత్తగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోలేరన్నారు. ప్యాకేజీ రూ.12.5 లక్షలు సరిపోదన్నారు. రూ.20 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఇస్తామని చెబుతున్న ప్యాకేజితో ఇంటి పునాదులు కూడా నిర్మించుకోలేరని, సెంటు భూమి కొనలేరన్నారు. అరకొర ప్యాకేజీతో గ్రామాలను ఖాళీ చేయిస్తే నిర్వాసితుల జీవనం దుర్భరమేనని ఆవేదన వ్యక్తం చేశారు. 2006లో జరిగిన సర్వే ఆధారంగా ప్యాకేజీ ఇవ్వాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ ఇచ్చేందుకు కటాఫ్ తేదీ 2019 ఆగస్టుతో గడువు పెట్టారని, ఆ తేదీన ఈ ఏడాది ఆగస్టు వరకు పెంచాలని, అప్పటి వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులందరికీ ప్యాకేజి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారులు మారినప్పుడల్లా అర్జీలు పెట్టుకోవడం... విచారణ పేరుతో కొందరి పేర్లను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. ఇది పద్దతి కాదన్నారు. నిర్వాసిత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని, అక్కడ సభలో నిర్వాసితుల జాబితా తయారు చేయాలన్నారు. ఒక్కో ముంపు గ్రామంలో 300 నుంచి 400 మంది పేర్లు ఆర్అండ్ఆర్ ప్యాకేజిలో లేకుండా పోయాయన్నారు. సంఖ్య కుదించి ప్రభుత్వం భారం తగ్గించుకోవాలనుకోవడం మంచిది కాదన్నారు. వెలిగొండ నిర్వాసితుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. అర్హత కలిగిన వారందరికీ ప్యాకేజి ఇచ్చిన తరువాతనే నీటిని విడుదల చేయాలన్నారు. ప్యాకేజి వచ్చిన వారు కూడా అర్హత ఉండీ ప్యాకేజి రాని వారికి అండగా నిలబడాలన్నారు. లక్షలాది మంది ప్రజలకు కోసం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. గతంలో చేసిన పోరాటాల ఫలితంగా రూ. 2.36 లక్షల ప్యాకేజి నుంచి రూ. 12.5 లక్షల వరకు పెంచుకోగలిగామన్నారు. ప్రభుత్వం కావచ్చు... అధికారులు కావచ్చు నిర్వాసితులను అన్యాయం చేసే విధంగా సృష్టిస్తున్న ఇబ్బందులను ఎదుర్కొనేందుకు, అందరికీ న్యాయం జరిగేందుకు మరో పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. నిర్వాసితులంతా ఐక్యంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని పిలువునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో పలువురు తమకు జరుగుతున్న అన్యాయంపై ఏకరువు పెట్టారు. గొట్టిపడియకు చెందిన నల్లబోతుల లక్ష్మయ్య మాట్లాడారు. గ్రామంలో చాలా మంది అర్హత ఉండీ ప్యాకేజిలో లేకుండా పోతున్నారన్నారు. ఒక తండ్రికి నలుగురు కుమారులు ఉండగా ఇద్దరు మాత్రమే ప్యాకేజిలో ఉంటున్నారని, మిగిలిన ఇద్దరు అర్హత ఉన్నా ప్యాకేజిలోకి తీసుకోవడం లేదన్నారు. అదే గ్రామానికి చెందిన మాలపాటి పెద్ద అల్లూరిరెడ్డి మాట్లాడుతూ తనకు ఉన్నది రెండున్నర ఎకరం పొలం మాత్రమే అన్నారు. అందులో ముప్పాతిక ఎకరం భూమికి నేటికీ పరిహారం ఇవ్వలేదన్నారు. అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టినా ఫలితం లేదన్నారు. గొట్టిపడియలో పుట్టి పెరిగి అదే గ్రామంలో జీవనాధారంగా మేకల పెంపకం చేపట్టిన బోగెం వెంకట చెన్నయ్య, బోగెం చిన్న చెన్నకేశవులు ప్యాకేజిలో లేరు. వారిద్దరికీ వివాహాలు జరిగాయి. భార్య, పిల్లలు ఉన్నారు. ప్యాకేజి రాకుంటే ఊరు వదిలి తాము ఎక్కడ స్థిరపడాలని శ్రీనివాసరావు ఎదుట వాపోయారు. రోజుకో చట్టం తీసుకు వచ్చి తమను పదేపదే ఆధారాలు ఇవ్వాలని కోరుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా అర్హత ఉండీ వందలాది మంది ప్యాకేజిలో లేకపోవడంపై శ్రీనివాసరావు విస్తుపోయారు. ఆ తరువాత సుంకేసుల గ్రామంలో పర్యటించారు. అక్కడా అదే పరిస్థితి నెలకొంది. ఆ గ్రామానికి చెందిన భీమవరపు లక్ష్మయ్య అనే వృద్ధుడు అక్కడే జన్మించాడు. అక్కడే జీవిస్తున్నాడు. వయో భారంతో ఇబ్బంది పడుతున్నాడు. అన్ని ఆధారాలూ ఉన్నాయి. 2006లో జరిగిన సర్వేలో అధికారులు పలక పట్టించి దింపిన ఫొటోలో కూడా ఉన్నాడు. కానీ ప్రస్తుత రీ సర్వేలో ప్యాకేజికి దూరమయ్యాడు. 'నా పరిస్థితి ఏంటి సారూ..' అంటూ శ్రీనివాసరావు ఎదుట తన ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగొండ నిర్వాసితులకు అన్యాయమే జరుగుతోందని, మీకు ఎలాంటి కష్టమొచ్చినా వెలిగొండ నిర్వాసిత పోరాట సంఘంతో పాటు సిపిఎం అండగా నిలుస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత పోరాట సంఘం కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, సిపిఎం ప్రతినిధులు డి.సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, డికెఎం రఫి, పి.రూబెన్, గంగిరెడ్డి రాజశేఖరరెడ్డి హామీ ఇచ్చారు.

నిరంకుశ జీవోను రద్దు చేయాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ అడుగు జాడలలోనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని, వారు చేసే ఆజ్ఞలన్నీ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు బిజెపిని రాష్ట్రంలో అడుగుపెట్టకుండా తిరస్కరించారని, అటువంటి బిజెపి జగన్మోహన్ రెడ్డి ద్వారా పెత్తనం చేయటం ప్రజలకు అవమానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవోని రద్దు చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఐక్య పోరాటాలు ద్వారా తిప్పికొడతామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఈ జీవోను రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు వ్యతిరేకిస్తున్నారని, హైకోర్టు కూడా 23 వరకు అమలు చేయవద్దని తీర్పు ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ జీవోను ఉపసంహరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమం ఉధృతమవుతుందని హెచ్చరించారు. సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కంకణాల రమాదేవి, బి.రఘురామ్ సత్యనారాయణపురం శాఖ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వైవిఎస్ చౌదరి, అనిల్ రావిపూడి

పరిషత్ నాటికల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామంలో శుక్రవారం ఎన్‌టిఆర్ కళాపరిషత్ అనంతవరం వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల పరిషత్ నాటికల పోటీలు ప్రారంభం అయ్యాయి. సినీ నిర్మాత వైవిఎస్ చౌదరి, సినీ దర్శకుడు అనిల్ రావిపూడి మొదట ఎన్‌టిఆర్, నటరాజ్ విగ్రహాలకు పూల మాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేసి నాటికల పోటీలను ప్రారంభించారు. నాటికల పోటీలతో గ్రామంలో సందడిగా ఉంది. నాటికలు చూడడానికి ప్రజలు వచ్చారు. సంక్రాంతి పండగకు ఇతర ఊళ్ల నుంచి వచ్చిన కొత్తవారితో కోలాహంగా ఉంది. శుక్రవారం కర్టెన్ కాల్ థియేటర్ హైదరాబాదు వారు ప్రధర్శించిన పెట్రోమ్యాక్స్ పంచాయితీ, పండు క్రియేషన్స్ వారి పక్కింటి మొగుడు నాటికలను ప్రదర్శించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎం శివనారాయణ, దేవేంద్ర, మధుకుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు జి పాండు రంగారావు, సినీ నాటక రంగ ప్రముఖులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెంచిన రోడ్డు టాక్స్‌లు తగ్గించాలి: సీఐటీయూ

ప్రజాశక్తి-మద్దిపాడు

పెంచిన రోడ్డు టాక్స్‌లను వెంటనే తగ్గించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. స్థానిక లారీ యూనియన్ ఆఫీస్ వద్ద శనివారం లారీ యాజమాన్యంతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఇప్పటికే డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి రవాణా రంగాన్ని నష్టాల ఉబిలో పడవేశారని పేర్కొన్నారు. సంక్రాంత్రి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు టాక్స్ పెంచడం శోచనీయమన్నారు. నిత్యావసర సరుకుల రవాణాకు ఉపయోగించే వాహనాలపై ప్రతి టన్నుకు 665 రూపాయిలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. రవాణా రంగాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీయడం సరికాదని, తక్షణమే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో లారీ యూనియన్ నాయకులు కే రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

19న ఒంగోలు జాతి పశువుల వేలం

చదలవాడ పశుక్షేత్రం డిడి రవి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని చదలవాడ పశుక్షేత్రంలోని 55 ఒంగోలు జాతి పశువులకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు పశుక్షేత్రం డిడి బి రవి తెలిపారు. వాటిలో ఒంగోలు జాతి పాడి ఆవులు 5, ఒట్టి ఆవులు 30, ఒంగోలు జాతి పెయ్యలు 9, పెయ్యదూడలు 5, కోడె దూడలు 6, మొత్తం 55కు వేలం పాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాటలో పాల్గొన దలచినవారు రూ.5 వేలు దరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చని అన్నారు. హెచ్చు పాటదారుడు వెంటనే సొమ్ము చెల్లించి పాడి పశువులను తీసుకువెళ్లాలన్నారు. లేనిచో రోజుకు రూ.500 అపరాధ రుసుం చెల్లించవలసి ఉంటుందని అన్నారు. పాటలో పాల్గొనువారు ఆధార్ కార్డు, పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. పాటను నిలుపుదల చేసేందుకు గాని, పశువుల సంఖ్య పెంచడానికి గాని కమిటీ వారికి పూర్తి అధికారం ఉందని తెలిపారు.

NOTICE

Global Agrigenetics

In order to make the indian farmers internationally competitive, Global Agrigenetics india Private Limited, brings to you the following 100% Water Soluble Mixture Fertilizers as per order dated 24.10.2015 issued by Ministry of Agriculture & Farmers welfare, Govt of india, New Delhi.

S.No.	Name of the Fertilizer	Total N(%)	Total P(%)	Total K(%)
1	18:46:00	18	46	00
2	00:52:34	00	52	34
3	12:61:00	12	61	00

Salient Features
1. 100% Water Soluble
2. Improves the quality and yield of the produce
3. Suitable to use through drip irrigation and foliar application

Packing: Available 100ml to 5lts.
Supply and sales of above grades will be done after 15 days

GLOBAL AGRIGENETICS INDIA PRIVATE LIMITED
(A Subsidiary of Nuziveedu Seeds Limited Regd office: D.No. 5-97-5, Subeej house, 6/12, Brodipet, GUNTUR-522 002, A.P India

వేలం ప్రకటన

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE::BAPATLA

E.P.No. 44 / 2018 IN DISPUTE No. 37/2017

Between:
M/s.Margadarsi Chit fund Pvt.Ltd., Rep. by its Sr. Manager,Guntur. ....DHR
AND
Mr.Ch. Rama Rao and Others . ...J.D.R's

పైనెంబరు ఇ.పి.లో పైకోర్టులో జె.డి.ఆర్.2, జె.డి.ఆర్.5 లకు సంబంధించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారి ఎదుట ది.**01-02-2023**న ఉ॥గం॥**10-30**ని॥లకు వేలం నిర్వహించ బడును, ఆసక్తిగలవారు వచ్చి పాడుకొనవచ్చును.

Schedule No-1: Property belonging to JDR No-2, Mr Rudrapati Sobha Chand,S/o.Adeiah,Situated at Bapatla West Village,Vijaya Durga talkies locality W-B :1-2, Survey No's:551/2, 551/5, 552/2, House No: 1-2-56 extent for 484 Sq.Yds of RCC House bounded by **East:**Kommanaboina Srinivas Rao, etc site 87ft, **South:**Municipal Road 50.1Ft, **West:**24 Wide Bazaar, 87 Ft, **North:** Bogineedi Santhi Sneha Latha, 50.1Ft.
Within the above boundaries an extent of 484Sq. Yds of RCC house and all its opportunities there in
DHR Value: 4,00,000/- Amin Value: 60,00,000/-
Schedule No-2: Property belonging to JDR No-5, Mr Chandra Giri Madhavi Latha, W/o. Rama Rao, situated at Bapatla West, Thalima Khana Area, Interior protion 1#1 to 93, W-B:6-10, Survey No's: 989/4, House No: 6-10-92/3 an extent of 140Sq.Yds of RCC House built in 750Sq.Ft. bounded by **East:**Municipal Road, 20.8ft, **South:**Kunta Srinivasa Rao House Site 64.8Ft, **West:**Parasaram Tulasi Krishna Site, 20.75Ft, **North:** K.Uma Maheswari House Site, 62Ft. within the above boundaries an extent of 140Sq.Yds of RCC house and all its opportunities there in.
DHR Value: 4,00,000/-; Amin Value: 40,00,000/-
Auction Date: 01-02-2023
Further Hearing: 08-02-2023.

NALLAMOTHU SUBBA RAO
Advocate for DHR, Bapatla.
Cell: 9618771325, 98851 81858

వేలం ప్రకటన
మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఇ.పి. నెం: 36/2021
ఇన్
ఓ.ఓస్ నెం: 143/2019
మైనేని వెంకయ్య చౌదరి ....డిహెచ్ఆర్
వర్సెస్
దారా చిన్న కోటేశ్వరరావు .... జెడిఆర్

పై నెంబరు ఇ.పి. బాకీని డిహెచ్ఆర్ రాబట్టుకొను నిమిత్తం ఇ.పి.ని దాఖలు చేయడమైనది. జెడిఆర్ తాలూకు క్రింది ఇ.పి. షెడ్యూలు ఆస్థిని 30-01-2023వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయబడును. కావాల్సిన వారు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును. వేలం షరతులు వర్తిస్తాయి.

షెడ్యూలు

ప్రకాశం డిస్ట్రిక్ రిజిస్ట్రేషన్, సబ్ రిజిస్ట్రార్ మార్కాపురం, దోర్నాల గ్రామ పంచాయతీ, హౌస్ బేరింగ్ డోర్ నెం: 4/273, సర్వే నెం: 117. హద్దులు: తూర్పు: మట్టుపల్లి కోటయ్య స్థలం, పడమర: బట్టు వీరారెడ్డి స్థలం, ఉత్తరం: గోనుగుంట్ల బిపిన్‌చంద్రపాల్ స్థలం, దక్షిణం: కర్నూలు టు గుంటూరు రహదారి.

Attached half of the share schedule property Width 12 feets, long 60 feets
SRO Market value Rs: 4,00,000/-
DHR value Rs: 4,00,000/-
Ameena value Rs: 8,00,000 Lakhs
(కోర్టు వారి అనుమతితో)
వేలం తేదీ: **30-01-2023**
Further Hearing Date: 06/02/2023
గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం

IN THE COURT OF THE HONBLE CHIEF JUDGE-CUM-MACT CITY CIVIL COURTS: AT :: HYDERABAD
O.P. No. 2779 of 2021
Between:
Smt. G. Mallamma and Others .... Petitioners
AND
A.P.S.R.T.C. & Others ....Respondents

NOTICE

To
Rodda Sudhakar S/o Late Naga Bhushanam, Age: about 49 years, Occ: Driver of Bus No. AP-292-3394, R/o. H.No. 37-1-383-5, Indira Colony, Old Ambedkar Bhavan, Ongole, Prakasham District (A.P)
....Respondent No.3

WHEREAS the above named Petitioners have filed the above case for compensation against you and others on account of death in Motor Accident. The above case is posted to 31-01-2023 at 10.30 A.M. for your appearance.

Therefore, you are i.e., the Respondent No.3 above named hereby directed to appear either in person or through an Advocate duly instructed to appear on **31-01-2023** at **10.30** A.M. in the above case to answer the Claim of the Petitioners. If you fail to appear before the above Hon'ble Court on the said date and time, the above case will be heard and decided in your absence.
(By order of the Court)
Sd/-
M/s. KURELLA ANANTHA CHARY, JELLA LINGAIAH, A.PADMA CHARY
Advocates
Flat No: G-2, Krishna Residency, 11-103, Pragathi Nagar, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad - 500 060.
Mobile: 9848278165.

సంక్రాంతి పండుగ అందరిదీ

ఆలోచింపజేసిన సాంస్కృతిక మేళా

ప్రజాశక్తి-చీరాల

కుల మతాలతో సంబంధం లేకుండా తెలుగు సాంప్రదాయాలను గౌరవిస్తూ అన్ని వర్గాల వారు ఆనందంగా జరుపుకునే సంక్రాంతి పండుగ అందరిదని వక్తలు అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగినదని, అయితే కేంద్ర బిజెపి, ఆర్ఎస్ఎస్, కుల మత విద్వేషాలను రెచ్చగొడుతూ అల్లర్లు సష్టిస్తున్నాయని దీనిపై ప్రజలందరూ ఆలోచించాలని పేర్కొన్నారు. శనివారం సంక్రాంతి పండుగ పురస్కరించుకున్న సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో ప్రజాసంఘాల జన విజ్ఞాన వేదిక (సాంస్కృతిక విభాగం), ప్రజా నాట్యమండలి ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, సిఐటియు, కెవిపిఎస్ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఏఐడిడబ్ల్యుఎ,

పాటలు పాడుతున్న సిఐటియు నాయకులు ఎం వసంతరావు

చీరాల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సాంస్కృతిక మేళా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ తరం యువతకు తెలుగు సాంప్రదాయాలపై అవగాహన లోపిస్తుందని, పండుగ సాంప్రదాయాలు గుర్తుచేస్తూ ఐక్యతను చాటేలా అలరింపచేసిన ఘంటసాల చైతన్య వేదిక గాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి, డి నిర్మలమ్మ, కే యశోద బృందం పాడిన గీతాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు కుర్ర రామారావు ఎన్జీవో నాయకులు బండారు హరిప్రసాద్, యుటిఎఫ్ నాయకులు జి సూరిబాబు, సిఐటియు నాయకులు ఎం వసంతరావు, కెవిపిఎస్ నాయకులు లింగం జయరాజు, సీనియర్ సిటిజన్స్ నాయకులు హరిహరరావు, కుర్ర శ్రీను, గోసాల ఆశీర్వాదం, ఎన్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-పంగులూరు

మాట్లాడుతున్న మాజీ జడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్

పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. పాఠశాల స్థితిగతుల గురించి జరిగిన అభివృద్ధి గురించి పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు తలపనేని రామాంజనేయులు సభకు తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి ఫలితాలను రాబట్టాలని కోరారు. పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్, రికార్డ్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని పాఠశాల ఉపాధ్యాయులు షేక్ లాల్ సాహెబ్, శ్రీగిరి శ్రీనివాసరావు సభకు తెలియజేశారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పోతుగంటి ఆరిఫ్, షేక్ అస్మి, బూరగ ఇందుకు క్విస్ విద్యాసంస్థల చైర్మన్ నిడమానూరి నాగేశ్వరరావు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్విజ్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాయిని వెంకట సుబ్బారావు, రాష్ట్ర సిపిఎం నాయకులు నాగబోయిన రంగారావు, నాగాలాండ్ ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు, పాపారావు మాస్టారు, పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు తలపనేని రామాంజనేయులు, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

మండూస్ తుఫాన్ వలన దెబ్బ తిన్న పొగాకు తోటలకు ఎకరాకు 25,000 రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని రైతు సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు వేలాదిగా తరలి రావాలని కోరారు. మండల పరిధిలోని వెంకటరాజు పాలెం, బసవన్నపాలెం గ్రామాలలో శనివారం రైతు సంఘం సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రంగారావు బృందం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిగా దెబ్బ తిన్న పొగాకు పంటకు ఎకరాకు రూ.25,000, పాక్షికంగా దెబ్బ తిన్న వాటికి రూ.10 వేలు ఇవ్వాలని కోరారు. రైతులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కోరారు. సమగ్ర సర్వే జరిపి కౌలు రైతులను గుర్తించి నష్ట పరిహారం వారికే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంట్యాల హనుమంతరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మాబు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కనపర్తి సుబ్బారావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మండల నిధులు రూ.1.70 కోట్లు గోల్‌మాల్?

అధికార పార్టీలోని ఓ గ్రూపు ఆరోపణ

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండల పరిషత్ సాధారణ నిధులు సుమారు 1.70 కోట్ల రూపాయలు గోల్‌మాల్ అయ్యాయని అధికార పార్టీలో ఉన్న ఒక గ్రూపు ఆరోపిస్తోంది. వివరాలలోకి వెళితే.. గత డిసెంబర్ నెలలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అయితే కొన్ని గ్రామాలకు సంబంధించి పూర్వం అభివృద్ధి చేసిన పనులకు నిధులను ఇస్తూ ఎంపీడీవో ఎం సాంబశివరావు నిర్ణయం తీసుకుని సంతకాలు చేసి, నిధులను మంజూరు చేసినట్టు తెలిసింది. జరిగిన ఈ సాధారణ సమావేశంలో మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల తీర్మానం పొందవచ్చని అనుకున్నారు. కానీ ప్రాదేశిక సభ్యులు ఎదురు తిరిగారు. ప్రజాప్రతినిధులుగా తమ గ్రామాలలో ఈ సాధారణ నిధులతో తాము అభివృద్ధి పనులు చేయాలని అనుకుంటే, గతంలో చేసిన పనులకు ఈ నిధుల నుంచి ఇచ్చేందుకు సభ్యులు సంతకాలు పెట్టలేదు. దీంతో ఎంపీడీవో ఇరకాటంలో పడ్డారు. మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల తీర్మానం లేకుండానే కొందరు స్థానిక నేతలు నిధులను ఎలా స్వాహా చేశారని ప్రశ్నిస్తున్నారు. దీంతో ఇటీవల నరసరావుపేటలో సంతమాగులూరు గ్రామానికి చెందిన ఒక కీలక నేత అధ్యక్షతన పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర నాయకులతో నిధుల స్వాహాపై చర్చించారు. ఈ విషయంపై జిల్లా నాయకుల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోనున్నట్లు వారు తెలిపారు. నిధుల స్వాహా విషయం మండల ప్రజలలో చర్చనీయాంశంగా మారింది.

వ్యక్తిని జైలుకు తరలిస్తున్న దృశ్యం

నేర ప్రవృత్తిని విడనాడాలి: ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల పట్టణానికి చెందిన మంగళగిరి రాహుల్ తేజ అలియాస్ కింగ్స్ రాహుల్ పై పీడీ చట్టం ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించేది లేదని అన్నారు. పట్టణంలోని లక్ష్మీపురంలో నివాసముండే 22 సంవత్సరాల మంగళగిరి రాహుల్ తేజపై బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో రెండు హత్యాయత్నం కేసులతోపాటు మొత్తం 8 కేసులలో నిందితుడిగా ఉన్నాడు. రౌడీషీట్ ఉన్నప్పటికీ పోలీస్ శాఖ ఆదేశాలను పాటించకుండా చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తుండడంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు పీడీ చట్టం ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఉత్తర్వుల మేరకు రాహుల్ తేజపై పీడీ చట్టం అమలు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఎన్ని విధాలుగా కౌన్సెలింగ్ ఇచ్చినా అతడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పీడీ చట్టం ప్రయోగించవలసి వచ్చిందని అన్నారు.

గోపాల్‌రెడ్డికి బాలినేని పరామర్శ

ప్రజాశక్తి-కొత్తపట్నం

గోపాలరెడ్డిని పరామర్శిస్తున్న బాలినేని

ఈతముక్కల మాజీ సర్పంచ్ వైసీపీ మండల నాయకులు దాచూరి గోపాల్‌రెడ్డిని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. శనివారం మధ్యాహ్నం ఈతముక్క ల్లోని దాసరి గోపాల్‌రెడ్డి నివాసంలో ఆయనను కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఇటీవల గోపాల్‌రెడ్డి ఆరోగ్యం బాగా లేకపోవడంతో పరామర్శించడానికి వచ్చినట్లు తెలిసింది. ముందుగా ఆయన కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గోపాల్‌రెడ్డి ఆరోగ్యం త్వరగా కుదుటపడి పార్టీకి అతను సేవలు అందించాలని ఆశిస్తున్నామన్నారు. మండలంలోని గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈతముక్కల మాజీ సర్పంచ్ మాకాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్టీలకు నాలుగు సంఘాలు ఉన్నాయని, వారందరికీ జగనన్న కాలనీలో ఒకే చోట నివేశన స్థలాలు కేటాయించాలని కోరారు. 24 గంటలు విద్యుత్ సరఫరా ఇళ్లకు, పొలాలకు వేరువేరుగా కేటాయించాలని కోరారు. ఎన్నికల సమయంలో ముస్లింలకు షాదీఖానా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, సత్వరమే నిర్మించాలని ముస్లింలు వినతి పత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న మడనూరు సచివాలయం బి2 త్వరగా నిర్మాణం చేపట్టాలని ఎస్సీ నాయకులు బిల్లా చెన్నయ్య ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. మడనూరు చినపట్టపాలెం నుంచి ఏటి వరకు రూ.48 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ సర్పంచ్ కోటేశ్వరరావు బాలినేని దృష్టికి తీసుకొచ్చారు. ఈతముక్కల గ్రామానికి చెందిన షేక్ రియాజ్ హొటల్‌ను మడనూరు గ్రామానికి చెందిన వ్యక్తికి బాడుగకు ఇచ్చామని, నెలకు 23,000 చొప్పున 6 నెలల అద్దె ఇవ్వలేదని, కరెంట్ బిల్లు చెల్లించలేదని, ఒంగోలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన బాలినేని కొత్తపట్నం ఎస్ఐ మధుసూదన్‌రావును పిలిచి అతనికి న్యాయం చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి, వైసీపీ మండల నాయకులు ఆళ్ల రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

9 మంది కోడి పందెం జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పామూరు

9 మంది కోడి పందెరాయుళ్లు అరెస్టు చేసిన సిఐ కె శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని తిరగలదిన్నె గ్రామ శివారులో కోడి పందేలు ఆడుతుండగా సమాచారం తెలుసుకున్న సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బందితో దాడి చేయగా 9 మందిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,550 నగదు, 8 కోళ్లు, 9 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పిసిపల్లి: మండలంలోని అన్నపురెడ్డి కొత్తపల్లి గ్రామ శివారు ప్రాంతంలో కోడి పందేలు ఆడుతున్న ఇరువుని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఎ నాగేశ్వరరావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2,400 నగదు, రెండు కోళ్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాట శిబిరాలపై దాడి: 9మంది అరెస్ట్

ప్రజాశక్తి-మద్దిపాడు

పేకాట శిబిరాలపై దాడి చేసి 9మందిని అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక ఎస్ఐ టీ శ్రీరామ్ శనివారం తెలిపారు. వీరివద్ద నుంచి రూ.1,820 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-దరిశి

దరిశి నగర పంచాయతీలోని శివరాజ్‌నగర్ శివారులలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.1,980 నగదును స్వాధీనపరుచుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామని ఆయన తెలిపారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-పామూరు

దగ్ధమవుతున్న ఇల్లు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన బోడవాడ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని బోడవాడ పంచాయతీలోని పాతూరు ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంబేటి చిన్న మాల్యాద్రి ఇంటిలో విద్యుత్ షాక్‌తో ఇల్లు దగ్ధమైంది. సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు.

గడ్డి మందుతో ఎండిపోయిన పైర్లు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని చవిటిపాలెం గ్రామానికి చెందిన వల్లెపు పెద్ద అక్కయ్యకు సంబంధించిన పొలంలో సాగుచేసిన వరి నారు, జొన్న పైరుపై ఒక వ్యక్తి గడ్డి మందును స్ప్రే చేయడంతో పైరు పూర్తిగా ఎండిపోయింది. బాధితుని వివరాల ప్రకారం.. చవిటిపాలెం గ్రామం సమీపంలో సర్వే నెంబర్ 491/2లో తన ముగ్గురు అన్నదమ్ములకు ఎకరమున్నర వ్యవసాయ భూమి ఉంది. ముగ్గురు మూడు అర్ధ ఎకరాలు పంచుకున్నారు. అయితే పెద్ద అక్కయ్య రెండో తమ్ముడు తిరుపతయ్య కుమారుడైన వీర వసంతరావు భూమి కొలతలలో అక్రమాలు ఉన్నాయని, మళ్లీ కొలతలు పెట్టాలని డిమాండ్ చేశాడు. అందుకు పెద్దక్కయ్య ఒప్పుకోక పోవడంతో, వారి ఇరువురు కుటుంబాల మధ్య గత నాలుగేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అద్దంకి కోర్టులో వివాదం నడుస్తా ఉంది. అయితే ఈనెల 13వ తేదీ శుక్రవారం ఉదయం పెద్దక్కయ్య కుటుంబీకులు లేని సమయంలో, వీర వసంతరావు పెద్ద అక్కయ్య సాగు చేసిన వరినారు, జొన్న పంటపై గడ్డి మందును చల్లాడు. దీంతో రెండు పైర్లు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో పెద్ద అక్కయ్య శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి-నిజాంపట్నం

సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆర్య తెలిపారు. సోమవారం మండల కేంద్రం నిజాంపట్నంలో ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని 'ఐక్యత కొరకు ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో గత పది సంవత్సరాలుగా నిజాంపట్నంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ కేవలం విద్యార్థి సమస్యలపై పోరాటాలే కాక భారతదేశ సాంస్కృతిక రంగాల్లోనూ విద్యార్థులను, ప్రజలను ప్రోత్సహించడంలో ముందుంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామ సౌజన్యంతో 15 జనవరి 2023న స్థానిక మోగదరమ్మ తల్లి దేవాలయం వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని 8121111513, 9985308815 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-మద్దిపాడు

సంక్రాంత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని కొలచన కోట, లింగంగుంట, మద్దిపాడు గ్రామాలలో, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ పోటీలు శనివారం నిర్వహించారు. గెలుపొందిన వారికి దాతల సహకారంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, శారద, శివ, ఝాన్సీ, ధనలక్ష్మి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

సర్వజనుల పండుగ సంక్రాంతి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

సంక్రాంతి సర్వజనుల, సర్వకళల వ్యవసాయ ఆధారిత పండుగ అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం బాపట్ల ఘంటసాల విగ్రహం వద్ద సంక్రాంతి పండుగ విశిష్టతను, నేటి సమాజంలో వచ్చిన మార్పులను ఆయన ప్రజలకు వివరించారు. కుల మతాలకు అతీతంగా సంప్రదాయంతో పాటు శాస్త్రీయత మేళవించి పండుగలు జరుపుకోవాలన్నారు. ఎంఇఓ నిరంజన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న శిద్దా రాఘవరావు

500 మందికి దుస్తులు పంపిణీ చేసిన శిద్దా

ప్రజాశక్తి-చీమకుర్తి

సంక్రాంతి పండుగ సందర్భంగా గోల్డెన్ గ్రానైట్స్, కామాక్షి గ్రానైట్స్ కంపెనీలలో పనిచేస్తున్న 500 మంది ఉద్యోగులకు, కార్మికులకు రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దుస్తులను పంపిణీ చేశారు. శనివారం క్వారీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తమ సంక్షేమమని, వారికి ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. క్వారీలో ఉత్పత్తితో పాటు, కార్మికుల క్షేమం కూడా ప్రధానమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోల్డ్ గ్రానైట్స్ జనరల్ మేనేజర్ ఏ గిరిబాబు, ఫస్ట్ క్లాస్ మేనేజర్ ఫణికుమార్, కామాక్షి గ్రానైట్స్ ఇన్‌ఛార్జి శిద్దా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త జీవోలతో ప్రజలపై దాడులు తగదు

భోగిమంటల్లో జీవో నెంబర్ ఒకటి ప్రతులను దహనం చేసిన సిపిఎం, ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-అద్దంకి

ప్రభుత్వాలే చట్టాలను ఉల్లంఘిస్తూ, కొత్త జిఓలతో ప్రజలపై దాడులు చేస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం అద్దంకిలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటి ప్రతులను స్థానిక పాత బస్టాండ్ సెంటర్ భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజల గొంతు వినిపించకుండా ఉండేందుకు, ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేయకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తీసుకొచ్చిందని విమర్శించారు. ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని నేడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటాన్ని ఆమె తప్పు పట్టారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు ప్రజా సంఘాలు, చివరికి కోర్టులు సైతం తప్పుపట్టినా రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకో పోవటం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే ఉన్న చట్టాల మేరకు అన్ని అనుమతులు తీసుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుంటేనే ప్రభుత్వం అనేక ఆటంకాలు సృష్టిస్తోందని గృహ నిర్బంధాలను రోజురోజుకూ పెంచుతోందని విమర్శించారు. ఇక కొత్త చట్టాలను తీసుకురావడం ద్వారా ప్రజల హక్కులను బలవంతంగా నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెంబర్ ఒకటిని ఉపసంహరించుకోకపోతే ప్రజలే ఈ ప్రభుత్వాన్ని మంటల్లో కలుపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, గుంజి వెంకట్రావు, ఆర్ కోటేశ్వరరావు, పి ఆదాము, బీ రూపేష్, షేక్ కరీం, బి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్: నియంత పోకడతో విడుదల చేసిన జిఓ నెం.1 ప్రతులను భోగి పండుగ సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ సభలు, ర్యాలీలను, నిరసనలను నిషేధిస్తూ తెచ్చిన జీఓ నెంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులు హరించటం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు నిర్వహించిన పాదయాత్రలు, ర్యాలీలు, బహిరంగ సభలను ఏమనాలి అని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలలో వచ్చే వ్యతిరేకత నోరు నొక్కడానికే ఈ జీఓ తెచ్చారని దుయ్యబట్టారు. సభలు, ర్యాలీలు నిర్వహించడం, నిరసన వ్యక్తం చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కులని అన్నారు. ప్రజలు ప్రత్యేక హోదా కావాలని, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేయవద్దని అడగాలన్నా సరే ఇప్పుడు జిఓ ఆటంకంగా ఉంటుందని అన్నారు. కావున జీఓ1ని వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరావు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు మనోజ్ కుమార్, నాయకులు బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాపట్లలో జీవో ప్రతుల దహనం

అద్దంకిలో భోగి మంటల్లో జీవో ప్రతులను దహనం చేస్తున్న రమాదేవి

పంగులూరు: కొత్త కొత్త జీఓలు తీసుకొచ్చి, ప్రజలపై దాడి చేసేందుకు ప్రభుత్వం పని చేస్తుందని సిపిఎం జిల్లా నాయకులు తలపనేని రామారావు, రాయిని వినోద్‌బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని శనివారం వేకువజామున పంగులూరులో భోగిమంటలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన ఈ జీవోను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, జీవోను పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటం చేయాలని కోరారు. అనంతరం జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తలపనేని సుబ్బారావు, పాలపర్తి ఏలియా, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: రాష్ట్రప్రభుత్వం రోడ్డులపై సభలు, ప్రదర్శనలను నిషేధిస్తూ తెచ్చిన బ్రిటిష్ కాలంనాటి (1861) నిరంకుశమైన జివో ఒకటిని రద్దు చేయాలని రేపల్లె నెహ్రూ బొమ్మ సెంటర్లో సిపిఎం అధ్వర్యంలో భోగిమంటలలో జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సంక్రాంతికి రాష్ట్రంలో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలంటే ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, తక్షణమే జీఓ1 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కెవి లక్ష్మణరావు, కె రమేష్, డి శ్రీనివాసరావు, జె ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నంబర్-1ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలలో బోగి మంటలలో ప్రతులను తగులబెట్టారు. మద్దిపాడు, ఘుడియాపూడి, దొడ్డవరప్పాడు, ఇనమనమెళ్లూరు గ్రామాలలో శనివారం వేకువ జామున మంటల్లో వేసి దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, షేక్ ఖాసీం, గద్దె జడ్సన్ కే సుబ్బారావు, మద్దిపాడు లారీ యూనియన్ నాయకులు కడియాల రఘు బాబు తదితరులు ఉన్నారు.

పంగులూరులో జీవో ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు: రోడ్లపై సభలు నిర్వహించరాదని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ 1ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం, సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు బస్టాండ్ సెంటరులో భోగిమంటల్లో జిఓ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రోడ్లపై సభలు, ప్రచారాలు నిర్వహించరాదని, ఎప్పుడో 1861నాటి బ్రిటీష్ వాళ్ళు తెచ్చిన వినాశకరమైన జిఓ నెంబరు 1ని తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నోరు నొక్కేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. కానీ అధికార పార్టీ వారికి ఈజిఓ వర్తించదా అని వారు మాత్రమే పెద్ద పెద్ద సభలు నిర్వహించుకోవచ్చా ప్రశ్నించారు. ఈ జిఓను హైకోర్టు సస్పెండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి శ్రీకాంత్, జి బసవపున్నయ్య, యు వెంకటేశ్వర్లు, కె శ్రీనివాసరావు, కె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిరంకుశ జీవో నంబరు 1ని నిరసిస్తూ ప్రతులను శనివారం సంతనూతలపాడులో భోగిమంటల్లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, ముద్రగడ సుబ్రహ్మణ్యం, ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో..

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో నంబరు ఒకటి ప్రతులను టిడిపి ఆధ్వర్యంలో శనివారం భోగి మంటల్లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ఉపాధ్యక్షుడు టి నరసింహారావు, ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు బి శంకర్, ప్రధాన కార్యదర్శి మాదాల శ్రీనివాసరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ముప్పవరపు శ్రీనివాసరావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్ మాధవిలత, టిఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి నారాయణస్వామి చౌదరి, నాయకులు రావుల సుబ్బారావు, రావులపల్లి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో జీవో ప్రతులు దహనం

ప్రజాశక్తి-అద్దంకి

వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు తీసుకువచ్చిన జిఓ నం-1 వ్యతిరేకిస్తూ శాసనసభ్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మణికేశ్వరం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి నేతలు జీఓ నెం-1 ప్రతులను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబుకు లభిస్తోన్న విశేష ప్రజాదరణను ఓర్చుకోలేక జగన్ ప్రభుత్వం రోడ్ షోలను నియంత్రిస్తూ చీకటి జీఓ తెచ్చిందని విమర్శించారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న జగన్ పోలీసు భద్రతా వలయాల మధ్య, పరదాల మాటున బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకం లేని ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను బలవంతంగా నియంత్రించడానికే రోడ్ షోలు, బహిరంగ సభలపై నిషేధాన్ని విధిస్తున్నారని అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర త్వరలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో వెలువడిన జీవోపై అనేక అనుమానాలున్నాయన్నారు. బ్రిటిష్ కాలం నాటి 1861 పోలీస్ చట్టం ఆధారంగా అర్ధరాత్రి ఒకటో నెంబర్ జిఓను తీసుకొచ్చి, ప్రజాస్వామ్యాన్ని జగన్మోహన్ రెడ్డి ఖూనీ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఇలాంటి జిఓల వల్ల జగన్‌రెడ్డి మరింత ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకోవడం మినహా సాధించేది ఏమి ఉండదని అన్నారు. ప్రతిపక్ష నేతగా పాదయాత్ర పేరుతో వేల కిలోమీటర్లు రోడ్లపై నడిచి ఇరుకు సందులో సభలు పెట్టిన జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతిపక్షాల సభలను, యాత్రలను అడ్డుకోవడం అతని దుర్నీతికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన జీఓల ద్వారా ప్రజాస్వామ్య హక్కులను హరిస్తోన్న జగన్‌రెడ్డి దుష్టపాలన అంతం అయ్యే రోజు అతి దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కరిముల్లా, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈసువలి, లక్ష్మారెడ్డి, అశోక్, రఫీ, మూకిటి శివ, పులివర్తి వెంకటేశ్వర్లు, మేకల ఆదినారాయణ కాలేషా, సుభాని, శ్రీను, మస్తాన్, దాసరి బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో జీవో ప్రతులను దహనం చేస్తున్న టిడిపి కార్యకర్తలు

మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆటలపోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఐక్యత కొరకు ఆటలు యువజన మైత్రికి బాటలు అనే నినాదంతో ఆటల పోటీలు జరుగుతున్న సందర్భంగా ఒంగోలు నగరంలోని కొత్త డొంక శివప్రసాద్ కాలనీ లో జరిగిన ఆటలు పోటీలకు ముఖ్య వక్తగా డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పునాటి ఆంజనేయులు మాట్లాడి బహుమతులు ప్రదానోత్సవం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి వై. దానియేలు, ఐద్వా నగర అధ్యక్షులు గోవిందమ్మ శ్రామిక మహిళ సిహెచ్ రమాదేవి సిఐటియు నాయకులు ఎస్‌డి. హుసేన్, బివి.రావు పాల్గొన్నారు.

మిలిటరీ కాలనీ ఆటలు పోటీల కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా నాయకులు కంకణాల రమాదేవి, గోవిందమ్మ, డివైఎఫ్ఐ నగర నాయకులు హరికష్ణ, పీరు, గురవయ్య, సురేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-దొనకొండ

మండలంలోని వెంకటాపురంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ఆధ్వర్యంలో భోగి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు, స్లో బైక్ రేస్ పోటీలు శనివారం నిర్వహించారు. విజేతలకు బహుతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భోగి మంటలు వేస్తున్న దృశ్యం

మసీద్ సెంటర్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రతి ఏడాది లాగానే సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సిద్ధమయ్యారు. స్థానిక మసీదు సెంటర్ ఎదురుగా కమిటీ నాయకులు శనివారం భోగిమంట వేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ప్రతి ఏటా కులమతాలకతీతంగా గ్రామ ప్రజలందరి సహకారంతో మూడు రోజుల పాటు ఈ సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంక్రాంతి వేడుకల కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, బెల్లం జయంత్ బాబు, చదలవాడ చంద్రశేఖర్, కామని వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రత్యేక సంచిను ఆవిష్కరిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

'భూహక్కు-భూరక్ష' సర్వేతో నష్టమే..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మార్కాపురం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న 'జగనన్న భూ హక్కు-భూ రక్ష' పథకంతో చేపట్టిన సర్వేతో భూ యజమానులకు నష్టం జరగనుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం నాడు మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో శ్రీనివాసరావు పై విషయాన్ని వెల్లడించారు. ల్యాండ్ పార్శిల్ పేరుతో పది మంది రైతుల సర్వే నెంబర్లు కలిపి ఉంచడంతో ఇబ్బందులు వస్తాయన్నారు. ఏదైనా ఆ భూమిని రైతు అమ్ముకోవాలనుకున్నప్పుడు రిజిస్ట్రేషన్ చేయాలంటే మిగిలిన తొమ్మిది రైతులు అంగీకరించాల్సి ఉందన్నారు. ల్యాండ్ పార్శిల్లో ఉన్న ఆ తొమ్మిది మందిలో ఏ ఒక్కరు అంగీకరించకపోయినా భూమి రిజిస్ట్రేషన్ కాదన్నారు. భూ సమగ్ర సర్వేలోనూ 90 శాతం తప్పులే జరుగుతున్నాయన్నారు. తక్షణమే ఈ సర్వే నిలిపేయాలన్నారు.

'మన రైతువాణి' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

'మన రైతువాణి' ప్రత్యేక సంచికను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆవిష్కరించారు. ఆవిష్కరణలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాలి వెంకటరామిరెడ్డి, పమిడి వెంకటరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య పాల్గొన్నారు.

భోగి మంటల్లో జీవో నెం.1 ప్రతులు

- **హక్కులు కాలరాసే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి**
- **ప్రజాసంఘాలు, వామపక్షాలు, టిడిపి డిమాండ్**

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రోడ్లపై సభలు, సమావేశాలు నిర్వహించరాదని ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 1 కాపీ కాగితాలను ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నగరంలోని అన్నీ పారిశుధ్య మస్టర్ డివిజన్‌లలో శనివారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమాల్లో యూనియన్ రాష్ట్ర నాయకులు కె సామ్రాజ్యం, జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు, నగర కార్యదర్శి యు కుమారి, నగర నాయకులు కె బాలకృష్ణ, కె మోహనరావు, తెల్ల విజయ, బందిళ్ల సుబ్బారావు, దారా లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

కొండపి: ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామిక హక్కులను హరించటం అమానుషమని సిపిఎం మండల కార్యదర్శి కె.జి.మస్తాన్ అన్నారు. రోడ్‌షోలు, ర్యాలీలు, సభలను నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జివో నెంబర్ ఒకటిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ శనివారం బోగి మంటలలో సిపిఎం ఆధ్వర్యంలో జీవో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల చిన్నపేతురు, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, రైతుసంఘం మండల కార్యదర్శి, సిపిఎం గ్రామ కార్యదర్శి మల్లెల కొండయ్య, మహిళా సంఘం మండల కార్యదర్శి అంగలకుర్తి మాదవి, సిఐటియు జిల్లా నాయకులు అంగలకుర్తి కోటేశ్వరరావు, సిపిఎం మండల నాయకులు గుమ్మళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పొదిలి: ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీ.ఓ.నెం.1ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ డిమాండ్ చేశారు. జీ.వో.నెం1కి వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు పొదిలిలో సిఐటియు ఆధ్వర్యంలో విశ్వనాథపురం సెంటర్, పంచాయితీ ఆఫీసు, జూనియర్ కాలేజి గేట్ వద్ద భోగిమంటల్లో జీ.వో. ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, సిఐటియు నాయకులు ఎ.వెంకట్రావు, బి.కోటేశ్వరావు, డి.సుబ్బయ్య, జి.నాగులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దర్శి: స్థానిక లంకోజనపల్లి రోడ్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిఓ నెంబరు.1ను భోగి మంటలలో దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు సందు వెంకటేశ్వరరావు, నారాయణ, రంగారావు, రంగనాయకులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: ప్రజా ఉద్యమాలను ప్రభుత్వం అణచివేయాలనే రహదారిపై సభలు, సమావేశాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఒకటిని రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డి సోమయ్య, సిఐటియు పట్టణ అధ్యక్షులు కే సుబ్బరాయుడు, జి.హరి, షేక్ హిమాంసా, జి.పి. తిరుమలయ్య, రషీద్, అల్లావలి, అల్లూరయ్య, యూసఫ్, ఎం.చెన్నకేశవులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: మండలంలో పలు గ్రామాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జీవో నంబర్.1ని భోగి మంటల్లో దహనం చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సెంటర్‌లో సిఐటియు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జీఓ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, పూసపాటి వెంకటరావు, ఎస్.ఆదినారాయణ, ఇట్టా నాగయ్య, యోహాన్, ఏడుకొండలు, నుగ్గు శ్రీను పాల్గొన్నారు.

రైతుసంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలంలోని కూనంనేనివారిపాలెం, పాటిమీదపాలెంలలో జీఓ ప్రతులు దహనం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపర్పంచ్ సోమినేని ప్రసాదు, రైతుసంఘం మండల అధ్యక్షులు బెజవాడ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, నల్లూరి కృష్ణయ్య, పుట్టా శ్రీను, మాదాల నారాయణ, దర్శి సుధాకర్, మాదాల నరసింహారావు, సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో..

కనిగిరి: పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జీవో నెం.1 ప్రతులను భోగిమంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ సైకో పోవాలి సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నంబుల వెంకేటేశ్వర్లు, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, ఎం చెంచిరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం: సభలు, సమావేశాలు, ప్రదర్శనలు రహదారుల్లో నిషేధించడాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తప్పుబట్టారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1 కాపీ ప్రతులను శనివారం ఉదయం భోగి మంటల్లో దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఒంగోలు పార్లమెంటుటిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ప్రతిపక్ష పార్టీ నేతల, పార్టీల గొంతు నొక్కడానికే ప్రభుత్వం జీవో నెంబర్.1 తీసుకొచ్చిందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆరోపించారు. భోగి పండుగ సంధర్భంగా శనివారం ఉదయం స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో టిడిపి ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, పట్టణ కార్యదర్శి దొంతా వెంకట్రావు, టిడిపి మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలి, తోటా మహేష్ నాయుడు, మంత్రూ నాయక్, సత్యనారాయణ గౌడ్, శనగా నారాయణరెడ్డి, అల్లూరయ్య చారి, రాములు, కామేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని దేవరాజుగట్టు టిడిపి కార్యాలయం వద్ద భోగి పండుగ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మా గంగరాజు, ఎంపీటీసీ దండా వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి ఇండ్ల రామకష్ణారెడ్డి పాల్గొన్నారు.

పొదిలిలో భోగి మంటల్లో ప్రతులు వేస్తున్న నాయకులు

హనుమంతునిపాడు: జీవో నెం.1 ప్రతులను టిడిపి హనుమంతునిపాడు మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి భోగి మంటల్లో శనివారం దహనం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, ఐ టిడిపి కోఆర్డినేటర్ కూడాలి రోశయ్య, తెలుగు రైతు నియోజకవర్గ ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, ఐ టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ బ్రహ్మంగౌడ్ పాల్గొన్నారు.

దరిశి: ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు తీసుకొచ్చిన జిఓ నెం. 1ను వెంటనే రద్దు చేయాలని దరిశి మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారపశెట్టి పాపారావు అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవో నెం.1 ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో దరిశి మున్సిపల్ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, నాయకులు వాసు, కోటయ్య, సంగా తిరుపతిరావు, శోభారాణి, ఎస్‌వి రామయ్య, రంగారావు, సుబ్బారావు, శ్రీనులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ వన్‌ను వ్యతిరేకిస్తూ భోగి పండుగ సంధర్భంగా స్థానిక నటరాజ్ సెంటర్‌లో భోగి మంటల్లో జీవో ప్రతులు వేసి దహనం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, నాగేంద్రబాబు, లక్ష్మయ్య, ఈదర మల్లయ్య, శేషాద్రి, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో టిడిపి ఆధ్వర్యంలో జీవో ప్రతులు దహనం చేస్తున్న నేతలు

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న వెంకటాద్రిరెడ్డి

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం పెరిదేపి గ్రామంలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను కొండపి జడ్‌పిటిసి మారెడ్డి అరుణ వెంకటాద్రిరెడ్డి శనివారం ప్రారంభించారు. 16వ తేదీ వరకు పోటీలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. 16న సాయంత్రం పెరిదేపి గ్రామంలో మ్యూజికల్ నైట్ మరియు డ్యాన్స్ బేబి డ్యాన్స్ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గుర్రపడియ వైసిపి నాయకులు మారెడ్డి శేషారెడ్డి, ముప్పవరం గ్రామ నాయకులు సురేష్, వెంకట్రావు, నల్లపు విజయరామరాజు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న స్నేహహస్తం ప్రతినిధులు

పేద కుటుంబానికి 'స్నేహ హస్తం'

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణానికి చెందిన కట్టా వెంకటేశ్వర్లు, సరోజ అనారోగ్యంతో బాధపడుతున్నారు. పేద కుటుంబానికి చెందిన వారికి జీవనాధారం వారి పిల్లలే. చిత్తుకాగితాలు ఏరుకొని తల్లిదండ్రులను పోషిస్తున్నారు. సంక్రాంతి పండుగను పురష్కరించుకొని వారి కుటుంబంలో ఆనందం నింపేందుకు కనిగిరి తహశీల్దార్ వి.పుల్లారావు నెలకు సరిపడా నిత్యావసరాలు, పిల్లలకు తినుబండారాలను స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరక్టర్ సుధీర్‌బాబు ద్వారా అందజేశారు. కార్యక్రమంలో స్నేహహస్తం సభ్యులు శివశంకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సిహెచ్ గురుబ్రహ్మం

ఆదర్శనీయుడు స్వామి వివేకానంద

ప్రజాశక్తి-కనిగిరి

అందరికీ ఆదర్శం స్వామి వివేకానంద అని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు చప్పరపు గురుబ్రహ్మం అన్నారు. స్థానిక కెటిసి స్టడీ సర్కిల్‌లో స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వివి రమణయ్య, ముక్కు బాలకృష్ణారెడ్డి, కేటిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కేటిసి పాపారాయుడు, సభ్యులు రాంగోపాల్, ఆదినారాయణ, మల్లికార్జున, వెంకీ పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని సూరారెడ్డిపాలెంలో వేముల శేషమ్మ, టంగుటూరు పంచాయతీ పరిధిలోని బుచ్చిరాజుపాలెం కాలనీకి చెందిన పట్నం ఇంద్రాణి గత కొంతకాలంగా చెముడు సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు నాయకులు మన్నం వెంకయ్య ద్వారా వినికిడి యంత్రాలను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు పమిడి వీరరాఘవులు, సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, తక్కెళ్ళపాటి సుధాకర్, నర్రా శ్రీనివాసులు, ఎంపిటిసిలు కొమ్ము ప్రభుదాసు, బొడ్డు వాసంతి – రవీంద్ర, వికలాంగుల యూనియన్ నాయకులు సవలం కోటేశ్వరరావు, రాజేష్, అవినాష్, సాగర్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-తర్లుపాడు

చదువుకున్న పాఠశాలను చదువు చెప్పిన గురువులను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయటం, తద్వారా పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో పాఠశాల అభివద్ధికి తోడ్పడటం ఎంతో అభినందనీయమని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థి కశ్శెట్టి వెంకట జగన్‌బాబు అధ్యక్షతన శనివారం జరిగింది.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ సమ్మేళనానికి శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, తర్లుపాడు గ్రామ సర్పంచ్‌పల్లె పోగు వరాలు, ఎంపిటీసీ అంకమ్మ, వైఎస్ఆర్ పార్టీ జిల్లా కన్వీనర్ సూరెడ్డి రామసుబ్బారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి యుటిఎఫ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పొదిలి

కొనకనమిట్ల మండలంలో చిన్నారికట్ల జిల్లాపరిషత్ హైస్కూల్ నందు ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ గత నెల 28 తేదీన అనారోగ్యంతో మరణించిన ఉపాధ్యాయురాలు చిలక లక్ష్మీ పద్మజ కుటుంబానికి ప్రకాశం జిల్లా యుటిఎఫ్ శాఖ సహకారంతో రూ.లక్షా 50 వేల రూపాయలు చెక్కును శుక్రవారం రాత్రి స్థానిక పొదిలి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘంలో పెద్దలు దాచూరి రామిరెడ్డి ఆలోచనతో 1994లో మృతిచెందిన ఉపాధ్యాయ కుటుంబాలకు సంక్షేమ పథకం ప్రారంభించారన్నారు. ఈ పథకంలో సభ్యులయి ఉండి మరణించిన కుటుంబానికి తక్షణమే రూ.1.50 లక్షలు సంఘం అందిస్తుందన్నారు. దీని వల్ల ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని, నైతికంగా మనోధైర్యాన్ని కూడా యూటీఎఫ్ సంఘం కల్పిస్తుందని పేర్కొన్నారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాసులు మాట్లాడుతూ ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా రావలసిన ఆర్థిక అంశాలన్నింటికీ

ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

సంఘం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ చవలం వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ పి శ్రీనివాసులు రెడ్డి, గుంటూరు ఐజాక్ బాబు, కే నరసింహారావు ఆర్. చంద్రమౌళి, పి.ఆంజనేయచౌదరి, జూపల్లి వెంకటేశ్వర్లు, కోనంకి సజీవరావు, వై.హరిబాబు, లక్ష్మీ పద్మజ భర్త ఏ.బాలకష్ణ, బంధువులు, చిలక మోహన్‌రావు, శ్రీనివాసులు, తుళ్లూరి శ్రీనివాసులు, చిలక శ్రీలత పాల్గొన్నారు.

క్రీడలు ఐక్యతను పెంపొందిస్తాయి

రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని కొత్తూరులో సిఎస్ ఎన్ఆర్ యూత్ ఫోర్స్ నిర్వహిస్తున్న మెగా వాలీ బాల్ టోర్నమెంట్‌ను రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి శని వారం ప్రారంభించారు. అనంతరం కనిగిరి మండలం, కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ చిన్న య్య కుమారుడు మన్నం నాగార్జున గుండె పోటుతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి.. రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూలె గోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

పిసిపల్లి: పిసిపల్లిలో జిల్లా స్థాయిలో జరిగే క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి శనివారం ప్రారంభించారు. మండలంలోని పిల్లివారిపల్లిలో అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

క్రికెట్ ఆడుతున్న చింతలచెరువు

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆటలపోటీలు

ప్రజాశక్తి-దరిశి

సంక్రాంతి సందర్భంగా దరిశిలోని శ్రీనివాస థియేటర్ దగ్గర సుందరయ్య భవనం రోడ్‌లో డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ఆటల పోటీలను సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లెమన్&స్పూన్, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్, మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య, సిఐటియు జిల్లా నాయకులు ఉప్పు నారాయణ, తాండవ రంగారావు, నాగరాజు, కాలేబాషా, నాగేశ్వరరావు, ఆదినారాయణ, జాన్, రంగ నాయకులు, భార్గవ్, జెర్సీపాల్, క్రిష్ణారెడ్డి, శ్రీను,యల్లమందారెడ్డి పాల్గొన్నారు.

కొండపి: 'ఐక్యత కోసం ఆటల పోటీలు.. యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఆటలపోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెజి మస్తాన్ మాట్లాడుతూ మొదటి బహుమతి రూ.3 వేలు, రెండో బహుమతి రూ.2 వేలు, మూడో బహుమతి రూ.వెయ్యి శ్రీ ప్రసన్నాంజనేయ ట్రస్టు వారి ద్వారా బహుకరిస్తామన్నారు.

దర్శిలో ఆటలపోటీలను నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ఆర్థికసాయం అందజేస్తున్న పిచ్చయ్యయాదవ్

బాలుడి వైద్యఖర్చుల కోసం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-త్రిపురాంతకం

కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న త్రిపురాంతకం మండలం, రాజుపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగరాజు, క్రాంతిల కుమారుడు చింతపల్లి లోకేష్‌ను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉపాధ్యక్షుడు రాచగొర్ల పిచ్చయ్య యాదవ్ శనివారం భోగి పండుగ సంధర్భంగా పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రూ.12 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంధర్భంగా పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చింతపల్లి లోకేష్‌కు ప్రతినెలా వైద్య ఖర్చులకు అయ్యే రూ.12 వేలను తాను అందిస్తానని లోకేష్ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైసీపీ మండల ఉపాధ్యక్షుడు చల్లా యల్లారెడ్డి, డీలర్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న దృశ్యం

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలోని తాటిచెర్ల పంచాయతీ, తాటిచెర్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు టిడిపి మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు జనార్దన్‌రెడ్డి, రమేష్ రెడ్డి, కాశీరావు, ప్రసాద్, ఆది, సాయి, బక్కయ్య పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న వంశీధర్‌రెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-గిద్దలూరు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా పొదిలికొండ పల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పొదిలికొండపల్లి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పామూరు

పామూరులో తూర్పు కోడిగుడ్లపాడు రోడ్డులోని ఎర్రమట్టి గ్రౌండ్‌లో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రిచౌదరి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటుపల్లి శ్రీను, మన్నం రమణయ్య, పువ్వాడి రామారావు, ఖాజా రహంతుల్లా, గోళ్ళ వెంకటేశ్వర్లు, యారవ శ్రీను పాల్గొన్నారు.

కోలాహలంగా ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లులో జరుగుతున్న ఎన్‌టిఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు కోలాహలంగా జరుగుతున్నాయి. 6వ రోజు ఉత్సవాలను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. భోగి రోజు కావటంతో రంగు రంగుల దుస్తులతో ప్రాంగణం కొత్త శోభ సంతరించుకుంది. భోగి సందర్భంగా చిన్నారులకు మాజీ జడ్పీచైర్మన్ ఈదర హరిబాబు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. ప్రదర్శనలు తిలకించేందుకు మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. మాజీ సర్పంచ్‌లు కొల్లూరి నాయుడమ్మ, డాక్టర్ బోడాల శ్యాంసుందర్‌లతో వెంకటేశ్వరరావు ముచ్చటించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు చెప్పారు. పరిషత్ నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే సింహాద్రి వెంకటరెడ్డి మాష్టారి కోలాట ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు కోలాటం అదరగొట్టారు. విజయవాడకు చెందిన డాక్టర్ రామన్ ఫౌండేషన్ సాయిబాబా నాట్య మండలి వారిచే సంస్కార భారతి ఆంధ్రప్రదేశ్ సౌజన్యంతో స్వాతంత్ర్య సంగ్రామం నాటకం ఔరా అనిపించింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే కళాకారులకు కమిటీ నిర్వాహకులు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. రోజుకో రకమైన వంటలతో కళాకారుల కడుపు నింపుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు భోజన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంకొల్లు ఎస్ఐ షేక్ నాయబ్‌రసూల్ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

చిన్నారులకు భోగి పళ్లు పోస్తున్న దృశ్యం, ప్రదర్శనలు తిలకిస్తున్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు

నేటి కార్యక్రమాలు

ఆదివారం జరగనున్న కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. కోలలపూడికి చెందిన మేరిమాత డప్పుల సమాజం మాష్టారు జీవయ్య నేతృత్వంలో డప్పుల విన్యాసం జరుగుతుంది.

ఇంకొల్లు బాల భక్త బృందావన భజన సమాజం వారిచే బృందావన భజన జరుగుతుంది. ఇంకొల్లు ఎన్ఆర్అండ్‌విఎస్ఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. హైదరాబాదుకు చెందిన కర్టన్‌కోట్ థియేటర్ వారిచే పెట్రోమాక్స్ పంచాయతీ నాటిక జరగనుంది. శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరి వారి ఆధ్వర్యంలో గమ్యస్థానాల వైపు నాటిక ప్రదర్శన జరగనుంది.

సంక్రాంతి ఆనందాన్ని నింపాలి: గొట్టిపాటి

ప్రజాశక్తి-అద్దంకి

సంక్రాంతి పండుగ పర్వదిన నేపథ్యంలో అద్దంకి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారతాయని, ప్రత్యేకించి గ్రామాల్లో నెలకొనే సందడి అనిర్వచనీయమైనదని తెలిపారు. మనందరిలో ప్రేమ, ఆప్యాయత, స్నేహం, సోదరభావం ఆవశ్యకతను ఆలోచనలను సంక్రాంతి పండుగ ప్రేరేపిస్తుందని అన్నారు. అలాగే పతంగుల సందడులు, భోగి మంటలు, పిండివంటలు, హరిదాసుల, గంగిరెద్దుల ఆటలు గ్రామాల్లో సంక్రాంతి శోభను ఇనుమడింప జేస్తాయన్నారు. ప్రజలంతా పాడి పంటలతో తులతూగాలని, అష్టైశ్వర్యాలతో కళకళలాడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-రేపల్లె

సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటలు పోటీలు నిర్వహించటం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ బి విజయసారథి అన్నారు. పట్టణంలోని నేతాజీ కాలనీలో ఎన్టీఆర్ స్కూల్ వద్ద మహిళలకు ముగ్గులు మరియు ఆటల పోటీలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో బహుమతులను మోపిదేవి రాజీవ్ యువసేన పేరుతో ఎస్‌కె అన్వర్ బహుమతులు ప్రదానం చేశారు. మరియు ఉమ్మడి కమ్యూనిస్టు నేత గాత్రం నాగయ్య, చిలకలూరిపేట వారి సహకారంతో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి విజయసారథి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గులు, ఆటలు ప్రజలు మధ్య ఐక్యతకు ఉపయోగపడతాయని ప్రజలందరూ సంతోషంగా ఉండే సందర్భాల్లో ప్రజాసంఘాలు నిర్వహిచటం అభినందనీయం అన్నారు. మహిళలు అని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. సీఐటీయూ రేపల్లె డివిజన్ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, మహిళా సంఘం (ఐద్వా)సభ్యులు కె అనురాధ, కె ఝాన్సీ, స్థానిక 24వ వార్డు కౌన్సిలర్ బేతపూడి కోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏం సూర్యప్రకాశ్, డివైఎఫ్ఐ కెవి లక్ష్మణరావు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పి లక్ష్మీ రూ.1,516, ద్వితీయ బహుమతి పి శిరీష రూ.1,116, మూడో బహుమతి వి మల్లీశ్వరి రూ.516 గెలుచుకొన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సీఐటీయూ, డివైఎఫ్ఐ నేతలు ఐ లీల కోటేశ్వరరావు, జె ధర్మరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

చీరాల: కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న గ్రామీణ క్రీడలు ప్రజలకు మరింత చేరువ అయి పార్టీ బలోపేతానికి దోహదపడతాయని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు దేవరపల్లి రంగారావు అన్నారు. శనివారం సంక్రాంతి పండుగ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబూరావు, సుభాషిణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీరాల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొని సంక్రాంతి పండగ వాతావరణాన్ని తీసుకొని వచ్చారని అన్నారు. పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతి మరియు చీర అందజేశామని అన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలు విజేతలకు అందజేశారు. అనంతరం డాక్టర్ ఐ బాబూరావు దంపతుల చేతుల మీదగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మర్రి శ్రీనివాసరావు, అలీమ్ భాయ్, బండ్లమూడి విజయ్ కుమార్, దొడ్ల బ్రహ్మానందం, రామస్వామి, హనీగ్రేస్, జంగా సునీత, తవటీకా రమ్య, మాదాల వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో బహుమతులు అందిస్తున్న దృశ్యం

చీరాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న రంగారావు

పర్చూరు: రోటరీక్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ మరియు ఆర్‌సిసి నాగులపాలెం వారు సంయుక్తంగా నాగులపాలెంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కోలాహలంగా జరిగాయి. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్స్, స్లోసైక్లింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు రూ.15 వేల విలువైన బహుమతులను రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, పి ఉదయభాస్కర్, తేళ్ల రమేష్‌చంద్ర, కె ఆంజనేయులు, పి చంద్రశేఖర్‌రావు, ఆర్‌సిసి నాగులపాలెం సభ్యులు శ్రీనివాసరావు, రామారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కొల్లా పద్మావతి, జట్టి పద్మజ, నర్రా లక్ష్మీసుధ వ్యవహరించారు.

సంతనూతలపాడు రూరల్: ఐద్వా జేవీవీ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు సంతనూతలపాడులోని ఎస్‌బిఐ సెంటర్లో శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలకు ముగ్గుల పోటీలు బాలబాలికలకు మ్యూజికల్ చైర్స్ లెమన్ స్పూన్ స్కిప్పింగ్, రన్నింగ్ రేస్ తదితర పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి టి ప్రమీల సాధించగా ద్వితీయ బహుమతి వీ జ్యోతి, తృతీయ బహుమతి వి శివకుమారి, కన్సోలేషన్ బహుమతి వి విజయలక్ష్మి సాధించారు. మ్యూజికల్ చైర్స్‌లో ప్రథమ బహుమతి ఆర్ జీవిత, ద్వితీయ బహుమతి వి శివ జ్యోతిలు సాధించగా స్కిప్పింగ్‌లో ప్రథమ బహుమతి పి లక్ష్మీ బాలాజీ, ద్వితీయ బహుమతి వి యామిని సాధించారు. లెమన్ స్పూన్ విభాగంలో ప్రథమ బహుమతి వి అంజలి, ద్వితీయ బహుమతి సిహెచ్ ప్రియాంక సాధించగా రన్నింగ్ రేస్‌లో ప్రథమ బహుమతి వి నిఖిల్, ద్వితీయ బహుమతి వి కుమార్ సాధించారు. ముగ్గుల పోటీలో 20 మంది మహిళలు పాల్గొనగా ఆటల పోటీలలో సుమారు 100 మంది బాలబాలికలు పాల్గొన్నారు. శనివారం రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతగా డాక్టర్ ఎన్ రాధాదేవి వ్యవహరించారు. ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి, నాయకురాలు బి పద్మ, కే బుజ్జి, బాలాజీ, శ్రావణి, జేవీవీ జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, డైఫీ నాయకులు ఆర్ జార్జి, ఎన్ రాజేష్, ఎం కార్తీక్, చిట్టెంశెట్టి అజయ్ పాల్గొన్నారు.

కొల్లా సుభాష్‌ను పరామర్శిస్తున్న ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్

పర్చూరులో ఆమంచి పరామర్శలు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు జడ్పీటీసీ సభ్యురాలు కొల్లా గంగాభవాని ఇటీవల మృతి చెందటంతో కుటుంబ సభ్యులను వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ శనివారం పరామర్శించారు. పర్చూరు మండలం నాగులపాలెం గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆమె భర్త, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల్లా సుభాష్ బాబును పరామర్శించారు. గంగాభవానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పర్చూరు మండల కన్వీనర్ కఠారి అప్పారావు తల్లి సీతారావమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీతారావమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమంచి వెంట ఏఎంసి మాజీ ఛైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, ఎంపిటిసి సభ్యురాలు ఎం సరోజిని, పిఏసిఎస్ అధ్యక్షులు కుక్కపల్లి నాగేశ్వరరావు, కారంచేడు ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, పర్చూరు మాజీ ఎంపిపి కోట హరిప్రసాద్, మల్లా శ్రీనివాసరావు, తోకల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనవరి మాస పండుగ

ప్రజాశక్తి-నిజంపట్నం

నిజాంపట్నం మండలం, ప్రజ్ఞ గ్రామంలో జనవరి మాస పండుగ వేడుకలు శనివారం ఎస్సీ కాలనీలోని చర్చి ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బసవయ్య అండ్ నాగేంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ యలవర్తి వెంకట్రావు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్తులు వెంకట్రావుకు ఘన స్వాగతం పలికారు. తదనంతరం పాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన పండుగ వేడుకలలో యలవర్తి వెంకట్రావు మాట్లాడుతూ పురాతనమైన, చారిత్రాత్మకమైన ప్రజ్ఞ గ్రామంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన చర్చిలో జనవరి మాస పండుగను ప్రజలందరూ కలసి జరుపుకోవటం అభినందనీయమని అన్నారు. గ్రామ అభివృద్ధికి బసవయ్య అండ్ నాగేంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. గ్రామ పెద్దలు చాలా నిబద్ధతతో పండుగ కార్యక్రమాలను జరుపుకోవటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యలవర్తి రవీంద్ర కిషోర్, చొప్పర సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దగ్గుబాడులో పర్యటించిన కృష్ణమోహన్

ప్రజాశక్తి-కారంచేడు

కారంచేడు మండలంలోని దగ్గుబాడు గ్రామంలో పర్చూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కృష్ణమోహన్ శనివారం పర్యటించారు. గ్రామంలో మంచి నీటి సమస్య ఉందని, చెరువులో నీరు లేకపోవటంతో తాగు నీటికి, వాడుక నీటికి సమస్య ఉందని కృష్ణమోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముల్లా సుఖూర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. వీరితో పాటు ఎంపిటిసి మౌలాలి రూ.30 వేలు, గ్యార సురేష్ రూ.20 వేలు, దండా చౌదరి రూ.10 వేలు అందజేశారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ ముల్లా నూర్ అహ్మద్, చుండి రాము, ముల్లా మగ్బుల్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న కృష్ణమోహన్

సోమవారం స్పందన రద్దు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం కనుమ రోజు సెలవు దినం కావడంతో 16న జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్ వేరువేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను శనివారం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ,ఎంపీపీ మారబోయిన మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మండల వైకాపా కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ యు.రామనారాయణరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు టి.చిన్నవెంకటరెడ్డి పాల్గొన్నారు.

భోగభాగ్యాల 'భోగి'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం నగరంలోని పలు చోట్ల భోగి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ముందుగా వేకువజామున లాయరుపేటలోని ఆయన నివాసం వద్ద ఆయన సతీమణి శచిదేవి, నగర మేయర్ గంగాగ సుజాతతో కలిసి భోగి మంట వేశారు. అనంతరం సివిఎన్ రీడింగ్‌రూం ఆవరణలో నిర్వహించిన భోగి ఉత్సవాల్లో పాల్గొన్నారు. తరువాత లాయర్‌పేట సాయిబాబా గుడి వద్ద లయన్స్ క్లబ్, జెసిఐ ఒంగోలు ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని భోగి మంట వేశారు.

చీమకుర్తి: జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నివాసం వద్ద భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

– మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాసం వద్ద భోగి మంటలు వేశారు.

భోగి మంటలు వేస్తున్న బూచేపల్లి

కార్యక్రమంలో శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు పాల్గొన్నారు. శిద్దా మాట్లాడుతూ ప్రజలందరూ సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

భోగి మంటలు వేస్తున్న శిద్దా

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చెరుకూరి రఘుకిరణ్

నేటి నుంచి ఆహ్వాన కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఈ నెల 15, 16 తేదీలలో చీమకుర్తి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆహ్వాన కబడ్డీపోటీలు పురుషుల, స్త్రీల విభాగాలలో నిర్వహిస్తున్నట్లు రోటరీక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంఎన్‌ఆర్ ధరణీ అపార్టుమెంట్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సభకు రోటరీక్లబ్ అధ్యక్షులు గొల్లపూడి కోటేశ్వరరావుచౌదరి అధ్యక్షత వహించారు. చెరుకూరి రఘుకిరణ్ మాట్లాడుతూ 15వ తేదీ ఉదయం నుంచి స్థానిక ఎంఎన్‌ఆర్ ధరణి అపార్టుమెంట్స్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వసతులలో పోటీలు ప్రారంభమౌతాయన్నారు. క్రీడాకారులకు అన్ని వసతులూ కల్పించినట్లు, కోర్టులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు విరివిరిగా పాల్గొని పోటీలు తిలకించవలసిందిగా కోరారు. ఈ సంధర్భంగా క్రీడా కోర్టుల ఏర్పాటును పరిశీలించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గొల్లపూడి కోటేశ్వరరావుచౌదరి, తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు మన్నం నాగరాజు, పిఎస్‌మూర్తి, ముప్పూరి చలమయ్య, గొల్లపూడి వెంకటరావు, వై.సురేష్, కె.హనుమంతరావు, రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు.

హక్కులు హరించే జీవో

రాష్ట్ర ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా ప్రజాఉద్యమాలపై నిర్బంధం మోపుతూ, ప్రజల హక్కులను హరిస్తూ తెచ్చిన జీవో నెంబ.1 ప్రతులు వామపక్షాలతో పాటు ఇతర ప్రతిపక్షాలు దహనం చేశాయి. అధికార పార్టీ నేతలు భోగి మంటలు వేసి పండుగ చేసుకుంటే ప్రతిపక్ష పార్టీల, ప్రజాసంఘాల నేతలు ప్రభుత్వం అడ్డగోలుగా తెచ్చిన జీవోను రద్దు చేయాలంటూ శనివారం నిరసనలు చేపట్టారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒంగోలులో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని.. జీవో నెంబర్.1 ప్రతులను దహనం చేశారు. సభలు, ర్యాలీలు నిర్వహించుకోవడం.. నిరసన వ్యక్తం చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, కానీ రాష్ట ప్రభుత్వం ఎక్కడో ఒక సభలో జరిగిన పొరపాటుని సాకుగా చూపిస్తూ ప్రజల హక్కులను హరిస్తూ జీవో తేవడం పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. జీవో నెం.1ను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని నేతలు హెచ్చరిస్తున్నారు.

బాపట్ల జిల్లా ఏర్పడ్డాక తొలిసారిగా సంక్రాంతి పండుగ ఉత్సవాలను జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించారు. సంస్కతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా అధికారులంతా తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. హరిదాసుల కచేరి, గంగిరెద్దుల రంకెలు, గాలిపటాల సందడితో సంక్రాంతి పండుగను చేసుకున్నారు.

బాపట్ల జిల్లాలోని కష్ణా నది పరీ వాహక ప్రాంతంలో భూములను పేదలు, దళితులు సాగు చేయటం కోసం వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో భూముల్లో ఉన్న ముళ్ళకంపలను, పిచ్చి కంపలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కొల్లూరు మండలంలోని చింతలంక, పెదలంక గ్రామాల్లోని పేదలు మరియు దళితులు వందలాది మంది కలిసి చాలాకాలంగా కష్ణా నది పక్కన ఉన్న ఈ భూములను పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఈ ప్రాతం లోని పేదలు నిత్యం కూలి పనులు చేసుకుంటూ సెంటు పొలం కూడా లేని పేదలుగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న భూములను పేదలకు పంపిణీ చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతోంది తప్ప ఆచరణలో అది జరగడం లేదు.

బాపట్ల జిల్లాలోని కూకట్లపల్లి గ్రామ పరిధిలో దళితులు, మాజీ సైనికులు 300 మందికి 150 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. కానీ ఆ 150 ఎకరాల భూమిని పెత్తందారులు ఆక్రమించుకొని తమ అధీనంలో ఉంచుకున్న నేపథ్యంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూకట్లపల్లి దళితులు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. పోరాట ఫలితంగా జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు వీలైనంత త్వరగా ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామని.. అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూస్తామని తహశీల్దార్ తెలిపారు.

విద్యుత్ బిల్లులో మీటర్ రీడింగ్ ఎక్కువగా ఉందని, ఇల్లు ఎక్కువ విస్తీర్ణంలో ఉందనే పలు కారణాలు చూపి ఎప్పటి నుంచో వస్తున్న వృద్ధుల, వికలాంగుల పింఛన్‌ను నిలిపివేయడం పట్ల పింఛన్‌దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా బాపట్ల జిల్లాలో 4397 మందికి నోటీసులను ఇచ్చారు. కానీ అధికార పార్టి నేతలను ఈ విషయమై లబ్ధిదారులు నిలదీయడంతో వారిలో కొందరికి ఈ నెలలో ఫింఛన్‌లు ఇచ్చారు. అయినా జిల్లాలో ఇంకా 1463 మందికి జనవరి నెల ఫించన్ నిలిపివేశారు. వారందరికి ఫించన్ పునరుద్ధరించాలని లేకపోతే ఉద్యమించాల్సి వస్తుందని ప్రజాసంఘాల నేతలు పేర్కొంటున్నారు.

ఇటీవల సంభవించిన మాండుస్ తుఫాన్ దాటికి దెబ్బతిన్న పంటలకు సంబంధించి నష్టపరిహారం విషయమై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. జరిగిన నష్టంలో పలు కారణాలు చూపుతూ అధికారులు పంట నష్టాన్ని తగ్గించి నివేదికలు రూపొందించారు. ఈ –క్రాప్ నమోదు పలుచోట్ల సక్రమంగా జరగలేదు. ఇలాంటి చర్యలతో బాపట్ల, ప్రకాశం జిల్లాలోని వేలాది రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వరి, పొగాకు రైతులు ఎక్కువ నష్టపోయారు. ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ, నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

కోర్టులో న్యాయం తప్పక జరుగుతుంది..

హైకోర్టు న్యాయమూర్తి మన్మథరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

హైకోర్టు న్యాయమూర్తి మన్మథరావు

'ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు పెరిగిపోతున్నాయి.. దానికి అనుగుణంగానే ప్రభుత్వం చట్టాలు తీసుకొస్తుంది.. అంచెలంచెలుగా ఉన్న న్యాయవ్యవస్థ ప్రజల కోసమే పని చేస్తోంది. న్యాయం కోసం కోర్టుకు వస్తే ఖచ్చితంగా జరుగుతుంది..' అని హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ కె.మన్మథరావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామైన శింగరాయకొండకు వచ్చిన శనివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎంత న్యాయం చేయాలో అంత చేసే అవకాశం కోర్టుల్లో ఉంటుందన్నారు. తాను హైకోర్టు న్యాయమూర్తిగా చేసి.. సంవత్సరం కాలం పూర్తయిందని.. సంవత్సరంలో 226 రోజులు పనిచేయడం జరిగిందని.. ఈ పని చేసిన కాలంలో 2300 కేసులు పరిష్కరించామని చెప్పారు. వీటిలో అనేక రకాల కేసులు ఎప్పటినుంచో పేరుకుపోయి ఉన్నాయన్నారు. వాటిని పరిష్కారం చేయడం జరిగిందని వివరించారు. 25 సంవత్సరాల పాటు లాయర్‌గా పనిచేసి హైకోర్టు న్యాయమూర్తిగా వెళ్లారన్నారు. ఈ రోజుల్లో కోర్టుకుపోయినా న్యాయం జరగదనే ఆలోచన మంచిది కాదన్నారు. న్యాయం కోసం కోర్టుకు వస్తే ఖచ్చితంగా జరుగుతుందన్నారు. జిల్లాలు విడిపోయినా కోర్టులు విడిపోలేదని పాత పద్ధతిలోనే ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి అలాగే కొనసాగుతాయని వివరించారు. శింగరాయకొండలో కూడా ఏడియం కోర్టు పెట్టే అవకాశాలు చాలా దగ్గరలోనే ఉన్నాయని వివరించారు. ఆయన వెంట సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులునాయుడు ఉన్నారు.

బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే

అలరించిన రంగోళి..

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి ఆధ్వర్యంలో పట్టణంలోని నాయుడు బజారులో సంక్రాంతి సందర్భంగా రంగోళి పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సతీమణి కల్పన ప్రారంభించారు. బహుమతులను మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.